వృద్ధురాలికి వంట గ్యాస్ సిలిండర్ అందజేస్తున్న యూత్ నాయకులు

వృద్ధురాలికి గ్యాస్ సిలిండర్ అందజేత

చిల్పూరు, అక్టోబర్ 8 : మండల కేంద్రానికి చెందిన నిరుపేద ఎండీ హమీదాకు బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకుడు కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నారగోని రవిచంద్ర వంటగ్యాస్ సిలిండర్‌ను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమీదాకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్కూరి సున్నాయి, రంజిత్, రమేశ్, రాజేంద్రప్రసాద్, రమేశ్, మహేందర్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

హాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులు

హాకథాన్‌లో సత్తా చాటిన ఎస్సార్ విద్యార్థులు

హసన్‌పర్తి, అక్టోబర్ 8 : హాకథాన్‌లో ఎస్సార్ యూనివర్సిటీ విద్యార్థులు మరోసారి సత్తా చాటారని యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ డాక్టర్ దీపక్‌గార్గ్ అన్నారు. అనంతసాగర్‌లోని ఎస్సార్‌యూలో 9వందల మంది ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థులు హాకథాన్ కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. 12 గంటల పాటు నిర్వహించిన హాకథాన్‌లో విద్యార్థులు జావ కోడింగ్ అంశంలో ఉత్సాహంగా పాల్గొని వారి నైపున్యాన్ని పరీక్షించుకున్నారని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శశికళ, సురేశ్, రవికుమార్, రవి చైతన్య పాల్గొన్నారు.

హెచ్ఎం రాజుకు సన్మానం..

రాజును శాలువాతో సత్కరిస్తున్న స్నేహితులు

హసన్‌పర్తి, అక్టోబర్ 8 : గ్రేటర్ 65 వ డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్‌కు చెందిన సట్కూరి రాజు చింతగట్టు జడ్పీపాఠశాలలో స్కూల్ అస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. భూపాల పల్లి జిల్లా రేగొండ మండలం రేపాక జడ్పీ పాఠశాలకు హెచ్ఎంగా ప్రమోషన్ పొందాడు. కాగా, ఆదివారం తన బాల్య మిత్రులు రాజును హసన్‌పర్తిలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ చిన్ననాటి మిత్రులు ఒకే చోట కలిసి సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. శీలం పార్థసారథి, బొక్క కుమారస్వామి, శ్రీనివాస్, రాజు, రవీందర్, రామకృష్ణ, శ్రీనివాస్, మురళి, మల్లయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, రఘు, అశోక్, బుచ్చిలింగం పాల్గొన్నారు.

కరుణ శ్రీ ఈ వెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షుడికి సన్మానం

రాజశేఖర్‌ను సన్మానిస్తున్న సాంస్కృతిక శాఖ సంచాలకుడు హరికృష్ణ

పర్వతగిరి, అక్టోబర్ 8 : రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటున్న కరుణ శ్రీ ఈ వెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్ (కరుణాకర్)ను సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ ఆదివారం రవీంద్రాభారతిలో శాలువాతో సన్మానించారు. ఈ వెంట్స్‌తో కళాకారులకు ప్రోత్సాహించేలా కృషి చేయడం హర్షణీయమని అభినందించారు. ఈ సందర్భంగా జీ రాజశేఖర్ పర్వతగిరి మండల కేంద్రంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నేతృత్వంలో కళలకు, కళాకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు.

ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసమే బతుకమ్మ చీరెలు

- భీమారం, కోమటిపల్లిలో చీరెలు పంపిణీ చేసిన కార్పొరేటర్ రజిత

హసన్‌పర్తి : భీమారంలో బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రజిత

హసన్‌పర్తి, అక్టోబర్ 8 : ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసమే మహిళలకు సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరెలు అందజేస్తున్నారని కార్పొరేటర్ జక్కుల రజితావెంకట్నేర్లు అన్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గ్రేటర్ 55 డివిన్ పరిధిలోని భీమారం, కోమటిపల్లిలో కార్పొరేటర్ ఆదివారం బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగను ప్రతి ఆడబిడ్డ సంతోషంగా జరుపుకునేలా బతుకమ్మ చీరెలను కానుకగా ఇచ్చి వారి కళ్లల్లో ఆనందాన్ని నింపుతున్న గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ 55 డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్, రైతు బంధు సమితి జిల్లా నాయకుడు విక్టర్‌బాబు, ప్రధాన కార్యదర్శి నాయకుపు శ్రీనివాస్, ఆలయ చైర్మన్ చింతల లక్ష్మణ్‌యాదవ్, డివిజన్ యూత్ అధ్యక్షుడు సాయి, గ్రామ అధ్యక్షుడు రాయికంటి సురేశ్, గాజాల గోవర్ధన్ పాల్గొన్నారు.

గీసుగొండ : బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు శివకుమార్

గీసుగొండలో..

గీసుగొండ : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని బీఆర్ఎస్ నాయకుడు సుంకరి శివకుమార్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్‌లో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సర్కారు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు నిద్రపట్టడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ధర్మారెడ్డిని మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డి గెలుపు ఖాయమైందని ప్రజలు బీఆర్ఎస్ వైపు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్‌రావు, కమలాకర్, రాధ, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ నూతన జేఏసీ ఎన్నిక

నూతన జేఏసీని ఎన్నుకున్న అంబేద్కర్ సంఘం ప్రతినిధులు

వర్ధన్నపేట, అక్టోబర్ 8 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ వర్ధన్నపేట పట్టణ నూతన జేఏసీని ఆదివారం ఎన్నుకున్నారు. వర్ధన్నపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఆధ్వర్యంలో నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహ ఏర్పాటుతో పాటుగా రానున్న రోజుల్లో అంబేద్కర్ వాదులంతా సంఘటితంగా ఉండాలనే భావనతో ఆదివారం అన్ని సంఘాలకు చెందిన ప్రతినిధులు నూతన జేఏసీని ఎన్నుకున్నారు. ఈ జేఏసీ నూతన అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు తుమ్మల యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా కే మహేందర్‌ను ఎన్నుకున్నారు. సందర్భంగా జేఏసీ ప్రతినిధులు, అంబేద్కర్ సం ఘాల ప్రతినిధులు, జేఏసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శితో బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో హనుమకొం డ సుధాకర్ ప్రతిజ్ఞ చేయించారు. అలాగే నూతనంగా ఎన్నికైన బాధ్యులకు కమిటీ బాధ్యతలను అప్పగించారు. రానున్న రోజుల్లో అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు కమిటీ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

పద్మశాలీ యువసేన నూతన కమిటీ

ఎన్నికైన కమిటీ సభ్యులు

శాయంపేట, అక్టోబర్ 8 : మండలకేంద్రంలో పద్మశాలీ యువసేన నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ నూతన అధ్యక్షుడిగా వడ్డెపల్లి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడుగా వనం దేవరాజు, ఉపాధ్యక్షుడిగా గోరంటాల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా బాసాని బాలకృష్ణ, కోశాధికారిగా గొట్టిముక్కుల రాజేశ్, సహాయకార్యదర్శిగా బత్తుల శ్రీధర్, కార్యదర్శిగా బాసాని రాజు, డైరక్టర్‌గా మార్త రాజు, బత్తుల రాజేశ్, కందగట్ల రమేశ్, చల్లా శ్రీనివాస్, గొట్టిముక్కుల రమేశ్, బాసాని సంతోష్ బాబు, బండారి రాజేందర్, దాసరి రవీందర్, కే ప్రకాశం, కే శేఖర్ ఎన్నికయ్యారు. అలాగే యువసేన సలహా కమిటీలో మంత్రి రమేశ్, మామిడి ప్రమోద్, మార్త సుమన్, బీ లక్ష్మీనారాయణ, గొట్టిముక్కుల రామ్మూర్తి, వలుపదాసు చంద్రమౌళి, బీ ప్రకాశ్ ఎన్నికయ్యారు. పద్మశాలీ యువసేనకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని తన ఎన్నికకు సహకరించిన అందరికి నూతన అధ్యక్షుడు వడ్డెపల్లి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

బహుమతి అందుకుంటున్న మసురం దివ్య

క్రికెట్ పోటీల్లో కొడకండ్ల యువతి ప్రతిభ

కొడకండ్ల, అక్టోబర్ 8 : మండల కేంద్రానికి చెందిన మసురం దివ్య క్రికెట్ పోటీల్లో తనదైన ముద్ర వేస్తూ ముందుకు దూసుకెళ్తున్నది. వరంగల్ వాగ్దేవి కళాశాలలో పీజీ చేస్తున్న దివ్య కళాశాల నిబంధనల ప్రకారం ఓ కంపెనీ ఇచ్చిన ప్రకటనను చూసి ఇంటెన్షిప్ కోసం దరఖాస్తు చేసుకుంది. ఈ క్రమంలో దివ్య విద్యా ప్రావీణ్యతను గుర్తించి ఇంటెన్షిప్ అవకాశం కల్పించింది. హైదరాబాద్ టాటా అడ్వాన్స్‌డ్ సిస్టం లిమిటెడ్ కంపెనీ వారు కల్పించిన అవకాశాన్ని దివ్య అవకాశంగా వినియోగించుకుంటుంది . వారం రోజులుగా సదరు కంపెనీ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు నిర్వహించిన బాక్స్ క్రికెట్ పోటీల్లో కంపెనీ తెలంగాణ విద్యార్థుల టీం కెప్టెన్ మసురం దివ్య క్రికెట్లో తన నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రథమ బహుమతి అందుకున్నారు. షీల్డ్‌ను టాటా కంపెనీ జనరల్ మేనేజర్ కేకే గుప్తా దివ్యకు అందించి ఆమె టీమ్‌ను ప్రశంసించారు. ఈ సందర్భంగా దివ్య మాట్లాడుతూ చదువు కొనసాగిస్తూనే ఇంటెన్షిప్ అవకాశం కల్పించిన టాటా కంపెనీకి చదువులో వెసులుబాటు కల్పించిన వాగ్దేవి కళాశాల యాజమాన్యానికి తోటి క్రీడాకారులకు కృతఘ్నతలు తెలిపారు. దివ్యను కొడకండ్ల సర్పంచ్ పసునూరి మధుసూదన్, స్థానికులు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పోటీల్లో రాణించాలని పలువురు ఆకాంక్షించారు.